[ 1. గౌళిపంతురాగం – అట చాపుతాళం — తాళ్లపాకవారి పదములు ]

ఏరీతి బొంకేవురా నాసామి ॥ ప ॥

ఏరీతి బొంకేవు ఇదుగో నీభుజమున । దేలిన పసపునిగ్గులు

నీమేనెల్ల । జారిన కుంకుమ జిగ్గులు । నీరెప్పలపై । పేరిన కాటుక కగ్గులు । వేణంగిరాయ । రారాయేటికి సిగ్గుని నాసామి. ॥ అ ॥

౧. ఎందుకు తక్కేవు మందగమనలతో పొందుసేయ వంటివి
పొందులు జేయగ బోకుంటే యేడది పందిటగాజుల కోతలు
నీమేనెల్ల చిందినగంధపుపూతలు । నీ పెదవుపై కందిన కెంపుల
పూతలు । చెక్కిట చెలువొందిన కస్తూరి గీతలు । నాసామి. ॥ ఏ ॥

౨. నిన్ననాతోనల్ల నీరజముఖియింటి – కెన్నడు పోవంటివి ।
ఎన్నడు పోకుంటే యిదిగో నీచెవినంటుకున్నది ముక్కర నొక్కులు ।
నెత్తురు గమ్ముచున్నది రొమ్మున పెక్కులు । నీనాలుకపై సున్నము మిం
చిన పొక్కులు । నీవిడువాలు కన్నుల నిద్దురసొక్కులు । నాసామి. ॥ ఏ ॥

౩. నిక్కము వేణంగి నిలయుడ । ననుగూడి యెక్కడ పోవంటివి
యెక్కడ పోకుంటే యిదుగో నీ గళమున చొక్కపుచందురు కావలు। నీమేనెల్ల
చిక్కిన చెమట వావలు। నీతలలోన సొక్కినపువ్వుల సోనలు। నన్నంటకు
మిక్కిలి నామీదానలు । నాసామి. ॥ ఏ ॥

[ 2. కేదారగౌళరాగము – ఝంపెతాళము ]

భామ శృంగారించు భావమే యందము ॥ ప ॥

కాముని రతిపాట కాంతకీలాగు ॥ అ ॥

౧. పూవొకటి వికసించె పున్నమచంద్రునివలె పూమీద మరిరెండు పూలుబూసె
రెండుపూవులనడుమపూసెనొకపువ్వు పూవుకిందముప్పదిరెండుపూమొగ్గలెత్తె.

౨. పక్షియొక్కటిబ్రాలె భద్రేభమనగాను పక్షిమీదను రెండుపక్షులాయెగా
రెండుపక్షుల నడుమనే వ్రాలెనొంపక్షి పక్షితో జోడుగా పరికెనొకపక్షి. ॥ భా ॥

౩. చిగురెత్తునే రెంటి చెందామరోయనగ చిగురుమీదను రెండుచిగురులెత్తెగా
చిగురుబోణీయింట శ్రీవెంకటేశుడు చిగురుటాకుపరితేనె చెలగిచవిజూచెన్. ॥ భా ॥

పట్టపుదేవులఁ దెచ్చి పడఁతులలోన నెల్లా
జట్టిగొని మోవితేనె చవి చూపేవు
అట్టే కూడితివి మగనాలికి రట్టు దగవా
గట్టిగా శ్రీవేంకటేశ గాకుసేయవలదు ॥ మగువ ॥

శంకరాభరణం 77

నీవే యిఁకఁ గరుణించవయ్యా
భావించి కత లేర్పరచఁగఁ గలరా ॥ పల్లవి ॥

మనసులోని నీమతకములెల్లా
కనుఁగొనఁగలరా కామినులు
వెనుకొని నీవాళ్లి వేసములింతేసి
దినదినమును నిటు తెలియఁగఁ గలరా ॥ నీవే ॥

నలుగడ నీ విటు నవ్విన నవ్వులు
తలఁచఁగఁ గలరా తగు సతులు
నెలకొని నీరతినేర్పుల చేఁతలు
కొలఁదులు వెట్టుక కొసరఁగఁ గలరా ॥ నీవే ॥

శ్రీవేంకటేశ్వర జిగి నీ మహిమలు
సేవించఁగలరా చిన్నెకలు
వావిరి నందరి వరుస నేలితివి
వావులు దెలుపుచు వారించఁ గలగా ॥ నీవే ॥ 78

సాళంగనాట

నీ వేల పంతాలాడేవు నేఁడు మాతోను
భావించితే నాఁడువారి పగటులివి ॥ పల్లవి ॥

చెక్కులఁ జేతులిడుక సిగ్గులతో నుండేది
చక్కనిప(స?)తులకెల్ల సహజమిది
జక్కవచన్నులమీఁద సారెఁ బయ్యెద మూసేది
వెక్కడా మానినులకు యిక్కువలివి ॥ నీవే ॥

యేపున గురుతు గని యేది యని యడిగితే
చూపి చెప్పవచ్చునా మాట్లు గాను
చేపట్టెలమేల్మంగను శ్రీవేంకటేశ కూడితి
తీపుగా వలచితివి తియ్యనిఁక వసమా ॥ అంగ ॥ 192

## మాళవిగౌళ

కాదని సాదించి నిన్ను కన్నుల జంకించేనా
ఆది గొని యిటువలె నైతిఁబో పైకొనరు ॥ పల్లవి ॥
సుద్దులొక్కటె తోడుత చూపులొక్కటెషిఁదట
వుద్దండపు చేఁతలు వేరొకటెమేన
పెద్దరికేలకు నీవు బెరయించేవు వలపు
అద్దివో యిందరిలోన నైఁతిబో పైకొనరు ॥ కాద ॥
నవ్వులొక్కటె ముందర నమ్మికలొకటెవద్ద
వువ్విళ్ళూర నడియాస లొక్కటెకును
రవ్వలకు నిట్లా నేరము కుప్పవేసేవు
అవ్వలివ్వలివారిలో నైతిఁబో పైకొనరు ॥ కాద ॥
సిగ్గులొకటె పొంతను శిరసొకటె తొడపై
వొగ్గినచేతులు వేరొకటైపై
నిగ్గుల శ్రీవేంకటేశ నేనలమేలుమంగను
అగ్గమై కూడితివిందు నైతిఁబో పైకొనరు ॥ కాద ॥ 193

## దేవగాంధారి

సరసుఁడ వన్నిటాను సర్వజాణవు
గరిమ నన్నిఁ దెలియఁ గదవయ్య నీవు ॥ పల్లవి ॥
సన్నలు సేసీ నీకు జవరాలు
యిన్నిటాను నీకిప్పుడేడ పరాకు
కిన్నెర వాయించీ నదె కెరలుచును
విన్నపాలందే వున్నవి వినవయ్య నీవు ॥ సరసు ॥

చిత్తగించి నాతో నింత సిగ్గువడేవాఁడు నాఁడే
కొత్తరేకలు సేయించుకోకుండవద్దా
బత్తిగల వాఁడనంటా పైకొనవచ్చేవాఁడు
పొత్తుల నామాటకు వుత్తరమీవద్దా ॥ ఏది ॥

గక్కన నన్నిట్లాను కాఁగిలించేవాఁ డప్పుడే
చెక్కులు నొక్కుచు సన్న సేయఁగవద్దా
యిక్కువలంటి శ్రీవేంకటేశుఁ డిట్టే నన్నుఁ గూడె
మక్కళించి నన్నిట్లా మన్నించవద్దా ॥ ఏది ॥ 489

శంకరాభరణం

అమర మాటాడితివి అవునే నీవు
జమళి మనమాటలు సరివచ్చేవే పో ॥ పల్లవి ॥

అచ్చపుఁ బంతపుమాట లాడేవు మగువ నీకు
చెచ్చెర నీమోవి యేల చిల్లులాయనే
ముచ్చట నామని కాలమునఁ బండిన పంటకు
లచ్చనలు వేయరా యీలాగుల నెవ్వరును ॥ అమర ॥

సూడుఁ బాడుకుఁ జేచాఁచే సుదతి వన్నిటా నీకు
యేడలేని జీరలు నేఁడేల వచ్చెనే
కూడి విచ్చనవిడిని కొనసాగే తీగెలకు
తోడనే ములుపొడిచి తుదఁ బోదిసేయరా ॥ అమర ॥

రతుల మారు మలసే రమణి నీచన్నులకు
సతమై వొత్తిన కందుజాడ లేడవే
యితవై నన్ను శ్రీవేంకటేశ నీవు గూడఁగాను
మతిలో ననురాగము మానునా పైమించక ॥ అమర ॥ 490

యిప్పుడే శ్రీవేంకటేశుఁ డేననిన కూటములు
చిప్పిలి నా మైనుండఁగ సిగ్గులయ్యీనే
ముప్పిరి నామీఁద నిట్టే ముంచినట్టి మోహములు
వొప్పుగా నాజవ్వనాన కుంకువాయనే ॥ ఎంత ॥ 537

## సామంతం

మగవారయినవారు మగరీతినుంట గాక
పగటులు మించి వలపతాలకు వత్తురా ॥ పల్లవి ॥
ఆవేశేసూ వాదించఁగా నడ్డాలు వచ్చేవు నీవు
కాపాడే నీపొందులిందు గాన వచ్చెనా
చేపట్టినవాఁడ నంటూ సిగ్గులు విడిచి నీవు
యీ పనులకు వత్తురా యిందరు నవ్వేరు ॥ మగ ॥
తగవు లిద్దరమును తమితోఁ దేరుచుకోఁగా
తెగి మాట వొరగులు దిద్దవచ్చేవు
మిగులా మోహింతునంటూ మేరలు మీరి నీవు
అగడుకు లోనౌదురా అందరు నవ్వేరు ॥ మగ ॥
సవతులము మాలోన సమ్మతించొక్కటి గాఁగ
కవతో నడుమ మమ్ముఁ గాఁగిలించేవు
తవిలి శ్రీవేంకటేశ తత్తరించి కూడితివి
యివల నీసుద్దులకు నిందరు నవ్వేరు ॥ మగ ॥ 538

